దిన పత్రిక
తొలి సమయం
శనివారం , 18 - 4 -2026

# తెలంగాణ ఉద్యమకారునికి భౌతిక కాయానికి నివాళులు అర్పించి పాడె మోసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి





**తొలి సమయం, వనపర్తి ఏప్రిల్ 17**

పెబ్బేరు మండలం యాపర్ల గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు  కీ.శే. గుడ్ల చిన్న నరసింహ ఆకస్మిక మరణ వార్తను తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నేడు వారి నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేసి, మనోధైర్యం కల్పించారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొని పాడె మోసి తమ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మండల పార్టీ అధ్యక్షులు వనం రాములు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కరే స్వామి, మాజీ జెడ్పీటీసీ వెంకటేష్, మాజీ ఎంపిపి రాజశేఖర్, సీనియర్ నాయకులు విశ్వరూపం, సాయి, మాలపల్లి వీరాస్వామి, గోపి బాబు, మైనార్టీ అధ్యక్షులు నజీర్, పాతపల్లి గోవింద్, కొండల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కానీ ప్లాట్ కేటాయించి ఇందిరమ్మ ఇల్లు కట్టించాలని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్

**తొలి సమయం, వనపర్తి ఏప్రిల్ 17**

కేటాయించిన ప్లాట్లు ఇవ్వకుండా, అక్విడేషన్ కార్డు ఇవ్వకుండా పత్రికా,మీడియా విలేకరులను తిప్పుకుంటున్న అధికారులు. జర్నలిస్టులకు తప్పని అగచాట్లు. గత ప్రభుత్వంలో విలేకరులకు ఇచ్చిన గృహ నిర్మాణ ప్లాట్లను తొలగించిన ఇప్పటి ప్రభుత్వం ఇప్పుడేమో అక్విడేషన్ కమిటీలు అంటూ కాలయాపన. వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్విడేషన్ కార్డు ఇవ్వాల్సిందే అర్హులంద రికీ ప్లాట్లు మరియు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాల్సిందే. అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్. ఈ సందర్భంగా ఐక్యవేదిక అధ్యక్షుడు డాక్టర్ సతీష్ యాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చిన్నచిన్న తప్పులతో విలేకరులకు ప్లాట్లు కేటాయించారు. అందులో కొన్ని తప్పులు ఉండడంతో అవి సరి చేయకుండా మొత్తంగా ఫ్లాట్లు పీకేశారు. దానివల్ల రెండున్నర సంవత్సరాలు వర్కింగ్ జర్నలిస్టులందరూ ఇల్లు లేకుండా, నిలువ నీడ లేకుండా కష్టపడుతున్నారని, వారి డిమాండ్లు నెరవేర్చకుండానే, ఇప్పుడు మళ్లీ అక్విడేషన్ కమిటీ అని విలేకరుల మధ్య చిచ్చు పెడుతున్నారు. అన్ని జిల్లాల్లో మాదిరిగానే వనపర్తి లో కూడా గతంలో ఇచ్చిన మాదిరీగానే వర్కింగ్ జర్నలిస్టులందరికీ, అక్రిడేషన్ కార్డు కేటాయిస్తూ



అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కానీ ప్లాట్ కేటాయించి ఇందిరమ్మ ఇల్లు కట్టించాలని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేస్తుంది. అధికారులు,ప్రజాప్రతినిధులు విభజించి పాలించే మనస్త త్వం వీడి అందరినీ ఒకేలా చూస్తే ప్రభుత్వాలకు మంచి పేరు వస్తుందని తెలియజే స్తున్నాము. ఇట్లు డా సతీష్ యాదవ్ మాజీ కౌన్సిలర్. అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు.

# సెల్ టవర్ నిర్మాణాన్ని అడ్డుకున్న స్థానికులు పనులు ఆపాలంటు నిరసన దీక్షలు





**తొలిసమయం, కొత్తగూడెం, ఏప్రిల్ 17 :**

భద్రాద్రి జిల్లా కొత్తగూడెం పట్టణం 60 డివిజన్ లోని ఓ ప్రయివేట్ భవంతి పై ఏర్పాటు చేస్తున్న సెల్ టవర్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ కూలిలైన్ నాయకులు, స్థానికులు ఆందోళన చేపట్టారు. సదరు భవనంలో ఏర్పాటు చేస్తున్న సెల్ ఫోన్ టవర్ పనులను ఎట్టి పరిస్థితిలోను ముందుకు సాగనివ్వమని ముక్త కంఠంతో నినదించారు. గత వారం నుండి జరుగుతున్న ఆందోళనకు మద్దతుగా స్థానిక కార్పొరేటర్ తరపున బిఆర్ఎస్ నాయకులు భీమా శ్రీధర్ మాట్లాడుతు సెల్ టవర్ నిర్మిండాన్ని వ్యతిరేకిస్తు స్థానికులు చేస్తున్న ఆందోళనకు తాము మద్దతుగా ఉన్నామన్నారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ చుట్టుపక్కల అంగన్వాడీ స్కూల్ తో పాటుగా పాఠశాలలో విద్యార్థులు చదువుకుంటు న్నారని, తరగతి గదులకు తక్కువ దూరంలో ఈ టవర్ నిర్మాణం చేపట్టడంతో విద్యార్థులతోపాటు స్థానికుల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. టవర్ నిర్మాణం వద్దంటూ ప్రభుత్వ అధికారులు , కలెక్టర్ అంకిత్ ల దృష్టికి తీసుకెళ్లినా టవర్ నిర్మాణ పనులు మాత్రం ఆపడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈ పనులు ఆపకుంటే ఆందోళనలు తీవ్రం చేస్తామని హెచ్చరించారు.

# మర్రిగూడెం అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు దుస్తుల పంపిణీ



**తొలి సమయం కొత్తగూడ 17 ఏప్రిల్ 2026**

గంగారం మండలంలోని మర్రిగూడెం గ్రామ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా & శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క గారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మర్రిగూడెం ఉపసర్పంచ్ సువర్ణపాక దీపక్ చిన్నారులకు స్వయంగా దుస్తులు అందజేశారు. పిల్లల ఆరోగ్యం, శుభ్రత, సౌకర్యం కోసం ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని ఆయన తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలు గ్రామీణ ప్రాంతాల్లో పిల్లల పోషణ, విద్య, సంరక్షణకు ముఖ్య ఆధారంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్ బట్టు సుశీల, పిల్లల తల్లులు, మహిళా సంఘాల అధ్యక్షులు మరియు గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చిన్నారులకు దుస్తులు అందినందుకు తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామంలో చిన్నారుల సంక్షేమం కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు గ్రామ ప్రతినిధులు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు.

# సిఐ ను మర్యాద పూర్వకంగా కలిసిన తుడుం దెబ్బ నాయకులు



**తొలి సమయం కొత్తగూడ 17 ఏప్రిల్ 2026**

గూడూరు మండల కేంద్రంలో ఈరోజు సౌహార్ద వాతావరణంలో ఒక సార్థకమైన కార్యక్రమం నిర్వహించబడింది. శాంతి భద్రతల పరిరక్షణలో కృషి చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్న వినయ్ కుమార్ ను తుడుం దెబ్బ జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సాలువాతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సమాజంలో శాంతి, క్రమశిక్షణ నెలకొల్పడంలో పోలీసు శాఖ పాత్ర అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను సహనంతో విని తక్షణమే స్పందిస్తూ పరిష్కార మార్గాలు చూపడంలో సిఐ గారి విధానాన్ని అభినందించారు. మండలంలో శాంతి భద్రతలు మెరుగుపడటానికి సిఐ గారి సేవలు విశేషంగా నిలుస్తున్నాయని కొనియాడారు. అలాగే, ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ విశ్వాసాన్ని పెంపొందిస్తున్న విధానం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. పోలీసుప్రజల మధ్య అనుబంధం బలపడేందుకు ఇలాంటి సేవాభావం ఎంతో అవసరమని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నరసింహారావు, సంజీవ తదితరులు పాల్గొని సిఐ గారిని అభినందించారు. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో ముగిసింది.